# గ్రామాన్ని విడదీయొద్దని కలెక్టర్‌కు వినతి



**ప్రజాపక్షం/కౌటాల:** తమ గ్రామాన్ని విడదీయద్దని కౌటాల గ్రామపంచాయతీ ప్రజలు సోమవారం కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేకు గ్రామపంచాయతీలోని సదాశివపేట, శివలింగాపూర్, నదిమాబాద్ కాలనీల ప్రజలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌటాల గ్రామపంచాయతీలో తమకు ఎలాంటి సమస్య లేదని, లేని సమస్యను సృష్టించేందుకే గ్రామ పంచాయతీని విడదీసి తమకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారని, గ్రామపంచాయతీ విడదీసే ప్రపోజల్స్ వెనక్కి తీసుకోవాలని వారు వినతి పత్రంలో కోరడం జరిగిందని, తమను విడదీయ వద్దని పంచాయతీ మినిస్టర్కు కూడా వినతి పత్రం అందించడం జరిగిందని వారు తెలిపారు.


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 07 జనవరి, 2024 | పేజీలు :7


# హమాలీ కార్మికుల ధర్నా...




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** నిర్మల్ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా సివిల్ సప్లై హమాలీల హామీల అమలు చేయాలని కోరారు.ఈ ధర్నా కు ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఎస్ విలాస్ హాజరై జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కామ్రేడ్ ఎస్ విలాస్ మాట్లాడుతూ గత 04 నెలలుగా సివిల్ సప్లై కమీషనర్ తో గతం ఒప్పందం అయిందని దాదాని అమలు చేయాలని అన్నారు.ఈ ఒప్పందం ఆధారంగా వారం లోగ జి ఓ విడుదల చేస్తామని కమీషనర్ హామీని నిలబెట్టుకో లేక పోయారని అన్నారు.తర్వాత కమీషనర్ కి నిర్లక్ష్యం చేయడం తో డిసెంబర్ 18న కమీషనర్ కార్యాలయం వద్ద ధర్నా చేసి సమ్మె నోటీసు ఇవ్వడం అప్పుడు కూడా 31 డిసెంబర్ లోగ జిఓ విడుదల చేస్తామని హామీ ఇచ్చి నిలబెట్టు కోలేదని,జనవరి 1 నుండి సమ్మెకు వెళ్ళమని,వెంటనే పెంచిన హమాలీ రెట్ల జిఓ ను విడుదల చేసి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.పెంచిన బోనస్,కుట్టుకులి,మహిళా కార్మికుల పెంచిన జీతం,ఐడి కార్డులు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కామ్రేడ్ పి.పుండాలిక్,జిల్లా యూనియన్ కార్యదర్శి మాట్లాడుతూ అధికారులు సమ్మెకు సహకరించాలని,సమ్మె విచ్చిన్నం చేయఫనికి ప్రయత్నం చేయవద్దని,జి ఓ ను ఇప్పించాలని అన్నారు.పి.ముత్యం జిల్లా అధ్యక్షులు,పి.భీమాష్,జిల్లా సహాయ కార్యదర్శి,భాధర్ జిల్లా ఉపాధ్యక్షులు,ఎస్.కొండిబ జిల్లా సహాయకార్యదర్శి,పిల్లి రమేష్,జాదవ్ రమేష్,ఘనంగా చక్కర్ శివాజీ,అన్ని మండల్ పాయింట్ హమాలీస్ పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను
# పరిష్కరించాలి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను అధిక ప్రాధాన్యమిస్తూ పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), లక్ష్మి కిరణ్ (రెవెన్యూ), ఇంచార్జి డిఆర్వో పవన్ కుమార్, డిఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబుతో కలిసి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 254 దరఖాస్తులు రాగా ఇందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలక సంస్థకు 46 వచ్చినట్లు అధికారులు తెలిపారు.



## సంస్కృతి, సంప్రదాయాలను
# కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్:** సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం ఆసిఫాబాద్ మండలంలోని కుటోద గ్రామంలోని భీమయ్యక్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద రూ. 2.5 లక్షలతో ఏర్పాటుచేసిన నీటి సరఫరా విద్యుత్ మోటార్ ను ప్రారంభించారు. ఆలయ వార్షికోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన కమిటీ పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యపై దృష్టి సారించాలని యువకులకు సూచించారు. క్రీడలతో మానసిక ప్రశాంతత పాటు శారీరక దృఢత్వం పెంపొందించుకోవచ్చని తద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ హైమద్, గిరిజన సంఘం నాయకులు, గ్రామస్తులు సిడం శంకర్, తిరుపతి , జంగు ,పొవుగ, భీము, రాము, సోము, జైతు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా
# 'ప్రజాపక్షం'

**ప్రజాపక్షం/ఆదిలాబాద్:** ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా ప్రజా పక్షం దినపత్రిక తన వారసత్వాన్ని కొనసాగిస్తూ ముందుకు కొనసాగుతుందని.ఆదిలాబాద్ డీపీఆర్ఓ తిరమల అన్నారు.సోమవారం డిపిఆర్ఓ కార్యాలయంలో ప్రజా పక్షం దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్2025 ఆవిష్కరించారు.సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సమాజంలోని లోపాలను ప్రజలకు ప్రభుత్వం చేయాల్సిన పనులను పత్రికలో వార్తలుగా రాస్తూ ప్రజాపక్షం దినపత్రిక ముందుకు సాగుతుందన్నారు.అదే ఒరవడిని కొనసాగిస్తూ మిగతా పత్రికలకు ఆదర్శంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా వారి అభివృద్ధి కోసం ప్రజాపక్షం దినపత్రిక తన వార్తల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వల దృష్టికి తీసుకెళ్తున్న కృషి అభినందనియమన్నారు.ఇదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ పత్రిక ఉన్నత స్థానానికి ఎదగాలని ఆయన అకాంక్షించారు.




## మోడల్‌స్కూల్‌లో ప్రవేశాలకు
# దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ జవహర్ నవోదయ విద్యాలయంలో ఆన్‌లైన్ అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కార్తీక సంధ్య సోమవారం ఒక ప్రకటన ద్వారా కోరారు. 202526 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల కొరకు జనవరి 6వ తేదీ నుండి ఫిబ్రవరి 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునే వారిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యుఎస్ విద్యార్థులకు 125 రూపాయలు, ఇతర విద్యార్థులకు 200 రూపాయలు ఆన్‌లైన్ పరీక్ష ఫీజు చెల్లించవలసి ఉంటుందన్నారు. పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను ఏప్రిల్ 3వ తేదీ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు అన్నారు. 6వ తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 13న ఉదయం 10 నుండి 12 గం.ల వరకు, 7 నుండి 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు అడ్మిషన్ టెస్టు నిర్వహిస్తారని ప్రిన్సిపాల్ కార్తీక సంధ్య పేర్కొన్నారు.

## స్నేహితుడికి తోటి మిత్రుల ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** నిజమైన స్నేహితులు అంటే తోటి స్నేహితులకు ఆపద వచ్చింది అంటే అరక్షణం కూడా ఆగరు వెంటనే స్పందించి సహాయం చేస్తారు. స్నేహానికి ఉన్న విలువ వెంటనే చాటుకుంటారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన మారుపాక లింగబాబు నాలుగు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్రంగా గాయాలు అవడంతో మెదడులో రక్తం గడ్డ కట్టుకుపోయి హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు . వైద్యులు చికిత్స కోసం చాలా డబ్బులు ఖర్చు అవుతాయని తెలిపారు ఆర్థికంగా వెనుకబడి ఉన్న కుటుంబానికి ఆర్థిక సహకారం అందించాలని తోటి మిత్రులు .2007 08పదవ తరగతి బ్యాచ్ కు చెందిన అంకం సతీష్ ,కట్ట రవి, బక్క శెట్టి రవి, హరీష్, నిరంజన్ చారి, గాదే మధు, శ్రీను కలిసి 75 వేల రూపాయలు జమచేసిఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తోటి స్నేహితుని వైద్య ఖర్చుల నిమిత్తం అతని నానమ్మ కు 75వేలు ఇచ్చి మానవత్వం చాటుకున్నారు .తోటి మిత్రుడికి ఆపద వచ్చింది అంటే ఏ క్షణమైనా సాయం చేయడానికి మే మున్నాం అంటూ ధైర్యం చెప్పి అతని కుటుంబాన్ని ఓదార్చిన స్నేహితులు .వీరితోపాటు గొల్లపల్లి రెడ్డి సంఘం వారు 10వేలు ,శ్రీకృష్ణ ఫౌండేషన్ వారు పదివేల రూపాయలు ఇవ్వడం జరిగింది .ఇంకా ఎవరైనా తోచినంత సహాయం చేయాలనుకున్న వారు 8142630027 నెంబర్ కు గూగుల్ పే ,ఫోన్ పే ద్వారా ఆర్థిక సహాయం అందించి తోటి స్నేహితునికి అండగా నిలవాలని తోటి మిత్రులు కోరారు.

## బోర్వెల్ పనులు ప్రారంభించిన మాజీ సర్పంచ్



**ప్రజాపక్షం/రామగిరి :**పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో బోర్వెల్ పనులను మాజీ సర్పంచ్ జిల్లాకాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు రామగిరి లావణ్య నాగరాజు సోమవారం ప్రారంభించారు. గ్రామంలో నీటి సమస్య ఉందని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన మంత్రి ఆర్జీ1 జిఎం లలిత్ కుమార్ కు చెప్పడంతో బోర్ మంజూరు అయింది. ముస్త్యాల గ్రామానికి బోర్ మంజూరు చేయించిన మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలుపగా అలాగే ఆర్ జి 1 జి ఎం లలిత్ కుమార్, సివిల్ ఆఫీసర్ వరాప్రసాద్,వసంత్ కుమార్ , రవి కి ఈ సందర్భంగా గ్రామస్తుల తరపున రామగిరి లావణ్య ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంటు కృష్ణా, గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యాదగిరి, బి సి నాయకులు పోతరాజు, రాము, విజయ్, సదానందం , రామచందర్, పాల్గొన్నారు.

## రాఘనేడు గ్రామాన్ని రూరల్ మండలంగా ప్రకటించాలని కలెక్టరుకు వినతి



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:**పెద్దపల్లి మండల పరిధిలోని రాఘనేడు గ్రామాన్ని రూరల్ మండలంగా ప్రకటించాలని తంగెడ రాజేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ చిన్న జిల్లాల ఏర్పాటులో భాగంగా పెద్దపల్లి మండల కేంద్రాన్ని జిల్లాగా మార్చారని తెలిపిన ఆయన రూరల్ మండలాన్ని రాజకీయ కారణాల వల్ల ఏర్పాటు చేయలేదన్నారు. మళ్ళీ కొత్త మండలాల అంశం తెరమీదకు రావడాన్ని స్వాగతించిన ఆయన మండల కేంద్రానికి ఉండవలసిన అన్ని అర్హతలు రాఘనేడు గ్రామానికి ఉన్నాయన్నారు. 13గ్రామ పంచాయతిలకు సమాన దూరంలో ఉండటంతో పాటు కేంద్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయదలిచిన ఎయిర్ పోర్టుల జాబితాలో రాఘనేడు పేరు ఉండటం గమనించాలని కలెక్టరుకు వివరించారు. రాఘనేడును రూరల్ మండలంగా ప్రకటించని పక్షంలో ఉద్యమాలకు పిలుపునిస్తామని రాజేశ్వరరావు స్పష్టం చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు బుర్ర అంజయ్య, మల్కా కుమారస్వామి, మామిడిపల్లి బాపయ్య, పిప్పళ్ళ శ్రీనివాస్, గుమ్మడి విజయ్, సూత్రం పరమేష్, తాళ్ల లక్ష్మణ్, గుర్రాల లింగయ్య, చింతపండు మల్లయ్య, కట్ల కనకయ్య, చింతపండు శంకరయ్య, మల్కా మధు, మల్కా కొమురయ్య, రామోజీల చారి, ఇల్లందుల అంజిబాబు, వేల్పుల బాపు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశికి విస్తృత ఏర్పాట్లు

**ప్రజాపక్షం / ధర్మపురి:** జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానంలో ఈ నెల 10న జరుగనున్న ముక్కోటి ఏకాదశి పర్వదిన ఉత్సవాన్ని పురస్కరించుకుని విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్ తెలిపారు. ముక్కోటి వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు భక్తుల సౌకర్యార్థం ఆలయం ముందు గుడి వెనుక నుండి వైకుంఠ ద్వారం వరకు ప్రత్యేక క్యూలైన్‌ల ఏర్పాటు అదే విధంగా ఉత్తర ద్వారం నుండి స్వామివారి వేదిక వరకు వివిధ రకాల పుష్పాలతో అలంకరణ తదితర ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఈవో శ్రీనివాస్ తెలిపారు. అదే విధంగా పోలీస్ శాఖ పక్షాన గట్టి బందోబస్తు, ఆరోగ్య శాఖ నుండి హెల్త్ శిబిరం, ఆర్టీసి పక్షాన ప్రత్యేక బస్సులు నడిచేలా ఏర్పాటు, విద్యుత్ శాఖ తరుపున నిరంతర విద్యుత్ సరఫరా తదితర ఏర్పాట్లు వేగంగా పూర్తవుతున్నాయని అన్నారు. ముక్కోటి ఏకాదశి రోజున ప్రాతః కాలమున 2.30 గంటలకు దేవాలయంలోని ముువ్వురు స్వాముల మూలవిరాట్‌ల కు మహాక్షీరాభిషేకం జరిపిన పిమ్మట ఉదయం 4గంటలకు వైకుంఠ ద్వారం వద్ద పుష్పవేదికపై ముువ్వురు స్వాములకు ప్రత్యేక పూజలు జరగనున్నట్లు అనంతరం 5గంటలకు వేద మంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల మధ్య ధర్మపురి శ్రీ మఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చితానంద సరస్వతి మహాస్వామి చేతుల మీదుగా వైకుంఠ ద్వారా దర్శనాన్ని ప్రారంభించడం ఉంటుందని చెప్పారు.

**హజరు కానున్న ప్రముఖులు :**ముక్కోటి ఏకాదశి వేడుకకు హజరు కావాల్సిందిగా ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తదితరులను ఆహ్వానించినట్లు ఇఒశ్రీనివాస్ తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఉత్తమ జిల్లా అధ్యక్షుడిగా సంజీవ్ కుమార్



**ప్రజాపక్షం /సుల్తానాబాద్:**లయన్స్ క్లబ్ ఉత్తమ జిల్లా అధ్యక్షుడిగా మాటేటి సంజీవ్ కుమార్ ఎంపికయ్యారు. ఆదివారం లయన్స్ ఇంటర్నేషనల్ రీజియన్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో లయన్ ప్రొఫెసర్ వేణుగోపాల్ రెడ్డి వైస్ ఛాన్సర్ కాకతీయ, పాలమూరు యూనివర్సిటీ చేతుల మీదుగా పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్ ఉత్తమ జిల్లా అధ్యక్షుడి అవార్డును అందుకున్నారు. ఉత్తమ జిల్లా లయన్స్ క్లబ్ అవార్డు అందుకోవడం,అలాగే ఉత్తమ జిల్లా కోశాధికారిగా పూసాల సాంబమూర్తి అవార్డు అందుకున్నారని మాటేటి సంజీవ్ కుమార్ తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవ చేయడంలో సదా ముందు వరుసలో ఉంటుందని, అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉత్సాహాన్ని ఇచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు జూ లూరి అశోక్,ఆడెపు సదానందం,జూపల్లితిరుమల్‌రావు,సుధీర్‌రావు,పల్లా అనిల్, హరహ చక్రవర్తి,నోముల వేణుగోపాల్,నరేందర్,కోడూ రి సతీష్,కోడూరివెంకటేశం,సతీష్,దాసరిప్రసాద్‌పాల్గొన్నా రు.

## నర్సరీని పరిశీలించిన డిఆర్‌డిఒ



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మచ్చుపేట,మైదంబండ గ్రామాల్లోని నిర్వహిస్తున్న నర్సరీ,సిగ్రీగేషన్ షెడ్డు పనులను సోమవారం రోజున మండల ప్రత్యేక అధికారి, డిఆర్‌డిఒ కళిందిని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా శీతకాలం ముగుస్తున్న తరుణంలో వేసవికాలంలో ఎండలు సంభావించే నర్సరీల్లో ఉన్న మొక్కలకు ఉదయం, సాయంత్రం రెండు సమయాల్లో నీటిని అందించాలని నర్సరీల నిర్వహకులకు సూచించారు. ఎండల నుండి మొక్కలను కాపాడేందుకు షెడ్ నెట్ లను ఏర్పాటు చేసుకోవాలని, మొక్కల సంరక్షకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఏవైనా మొక్కలు ఎండిపోతే తక్షణమే వాటి స్థానంలో కొత్త మొక్కలను సిద్ధం చేయాలన్నారు. నర్సరీలో మొక్కల పెంపకంలో అలసత్వం చూపొద్దని, నిర్దేశించిన లక్ష్యం మేరకు నర్సరీల్లో మొక్కలను సిద్ధం చేయాలన్నారు.సిగ్రీగేషన్ షెడ్లలో కృత్రిమంగా తయారుచేస్తున్న ఇరువులను గ్రామంలోని ప్రకృతి వనాలకు ఉపయోగించాలని పంచాయతీ కార్యదర్శిలకు ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు.అనంతరం మైదంబండ గ్రామపంచాయితీ పరిధిలోని సామూహిక మరుగుదొడ్లు పరిశీలించిన డిఆర్‌డిఒ సామూహిక మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ప్రజలు ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ లావణ్య,టెక్నికల్ అసిస్టెంట్స్ బత్తుల అంజయ్య, ఓంకార్, పంచాయతీ కార్యదర్శులు రవీందర్, రాజేందర్, ఫీల్డ్ అసిస్టెంట్లు ధూమల శ్రావణ్ కుమార్, మెడగొని రాజ్ కుమార్ తోపాటు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్విజ్ పోటీలు




**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్, పోచారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం వర్డ్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం వారికి బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి కమ్యూనిటీ కో ఆర్డినేటర్ రజిత, చంద్రశేఖర్ లు కౌమార దశ శిక్షణ కార్యక్రమంలో 8,9,10 వ తరగతుల విద్యార్థులకు వివిధ అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంకప్ 2024కు రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్:** పల్లెల నుండి ప్రపంచ స్థాయి వరకు ఎదగాలని సిఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన కరాటే సెలక్షన్లో పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి విద్యానికేతన్ లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని డి. స్ఫూర్తి జిల్లాలో సెలెక్ట్ అయి డిసెంబర్ 30 నుండి జనవరి 2వ తేదీ వరకు హైదరాబాద్ యూసుఫ్ గూడా, లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పాల్గొని, ప్రశంస పత్రము పొందినట్లు కరాటే మాస్టర్ మల్యాల రామస్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు.డి.స్ఫూర్తి ని గాయత్రి విద్యానికేతన్ చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ అల్లెంకి రజనీ దేవి మరియు ప్రిన్సిపల్ విజయ్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం/మోర్తాడ్:**బాల్కొండ మండల కేంద్రంలో సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కాంగ్రెస్ నాయకులు సోమవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజా ప్రభుత్వం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ. 12వేలు ఆర్థిక సహాయం అందిస్తామని సీఎం ప్రకటన చేయడం హర్షణీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమన్నారు. నియోజకవర్గ ప్రజల తరుపు సిఎంకే కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గౌడ సంఘం యువసేన అధ్యక్షుడిగా ఉదయ్‌గౌడ్ ఎన్నిక

**ప్రజాపక్షం/ఆర్మూర్:**మునిసిపల్ కేంద్రంలో కోటార్మూర్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సోమవారం జిల్లా గౌడ యువసేన సంఘం ఆధ్వర్యంలో మండల కమిటిలను ఏర్పాటు చేశారు. ఇందులోభాగంగా ఆర్మూర్ మండల యువసేన అధ్యక్షుడిగా మోసంపలిల ఉదయ్‌గౌడ్ ఆర్మూర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా నరేందర్ గౌడ్ మామిడిపల్లి, మురళీగౌడ్ ఇస్సపల్లి, జనరల్ సెక్రెటరీగా తిరుపతిగౌడ్ ఫతేపూర్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఉదయ్‌గౌడ్ మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన జిల్లా కమిటి పెద్దలకు ఆర్మూర్‌లో ఉన్న గౌడ సంఘ పెద్దలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్వాసకోశ వ్యాధులపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/నందిపేట్ :**నందిపేట్ మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం శ్వాసకోశ వ్యాధుల గురించి అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో డాక్టర్ ప్రవీణ్ డాక్టర్ స్వాతిలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు ఇంటింటికి తిరిగి శ్వాసకోశ వ్యాధుల గురించి వివరించాలని, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మరింత ఈ వ్యాధులు ప్రబలకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో వారికి వివరించారు. కార్యక్రమంలో భాస్కర్, పద్మావతి, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు భరోసాపై నిరసనల జోరు పెంచిన బిఆర్‌ఎస్ శ్రేణులు

**ప్రజాపక్షం/బాన్సువాడ:**వర్నిమండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో బిఆర్‌ఎస్ పార్టీ పిలుపుమేరకు బిఆర్‌ఎస్ కార్యకర్తలు రైతు భరోసా ప్రభుత్వం ఎగ కొట్టినందుకు నిరసనగా పోస్టర్లు వేసినిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రైతులను రైతు భరోసా పేరుతో మోసం చేసిందన్నారు. ఎకరాకు 15 వేలు ఇస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రస్తుతం 12 వేలు ఇస్తామనడం ఎంతవరకు సమంజసమన్నారు. కార్యక్రమంలో నాయకులు సాయితేజ, ఇసాక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బఫర్‌జోన్‌లో అక్రమంగా ఇల్లు కడుతున్న వారిపై చర్యలు

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :బఫర్ జోన్‌లో అక్రమంగా ఇల్లు కడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని మా భూమి మాకు ఇప్పించాలని కలెక్టర్‌ను గుర్తు సత్వగంగు కోరుతున్నామన్నారు. సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్, డీపీఓ లకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. వేల్పూర్ మండలం రామన్నపేట్‌లో 44, 46 లలో 6 గుంటల భూమి కలదని ఆ పక్కనే బుర్కుంట చెరువు దగ్గర బఫర్ జోన్‌లో 40 బి/1, 40 బి/2/2, 41 గల సర్వే నెంబర్ వ్యవసాయ భూమి బుర్కుంట చెరువు దగ్గర బఫర్‌జోన్‌లో వ్యవసాయ భూమి నాలాగా మార్చి ఓపెన్ ప్లాట్లు పెట్టి అమ్ముతున్నారన్నారు. ఈ సర్వే నెంబర్ 44 సర్వే నెంబర్ భూమిలో అక్రమంగా ప్రవేశించి కొంత భాగంలో నిర్మాణం చేపట్టారన్నారు. మా మామా గుర్తుల రాజారాం పేరుపై పహాణీ కలదని, కొత్త పట్టా పాస్‌బుక్‌లో ఇంకా నమోదు కాలేదని వెంటనే నమోదు చేసి ఆ భూమిని మాకు ఇప్పించాలని కోరుతున్నామన్నారు. పంచాయతీసెక్రటరీనిఅడగగా మేము ఎలాంటి పర్మిషన్ఇవ్వలేదనిచెబుతున్నారనిపర్మిషన్ లేకుండా నిర్మిస్తున్నవారిపైచర్య లుతీసుకుని మా భూమి మాకు ఇప్పించాలని కోరారు.

## రాబోయే తరాలు వ్యర్థాలు లేని పరిసరాలను చూడాలి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:రాబోయే తరాలు ప్రకృతి సంపదను అనుభవించాలంటే వ్యర్థాలు లేని పరిసరాలను చూడాలని జిల్లా విద్యాధికారి సిహెచ్.వి.జనార్ధన్ రావు కోరారు. కరీంనగర్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఎంపిక చేయబడిన 50 పాఠశాలల విద్యార్థులు, సైన్స్ ఉపాధ్యాయులకు నేషనల్ గ్రీన్ కార్ప్స్ (ఎన్‌జిసి) కార్యక్రమాలపై స్థానిక వాణినికేతన్ హైస్కూల్‌లో 'వ్యర్థం నుంచి అర్థం ' అనే అంశంపై ఒక రజు వ్యర్థాల ద్వారా తయారు చేసిన వివిధ ఆర్టికల్స్ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డీఈవో జనార్ధన్ రావు మాట్లాడుతూ నిత్యజీవితంలో మన ఇంట్లో ,పరిసర్లా వెలువడుతున్న వ్యర్థాలను నుంచి ఎలా సంపదను సృష్టించాలనే దానిపై దృష్టి సారించాలన్నారు. వ్యర్థాల ద్వారా సృజనాత్మకతతో అందమైన వస్తువులను తయారు చేసి మార్కెటింగ్ ద్వారా ఎలా డబ్బులు సంపాదించాలి? గృహవసరాలకు తిరిగి ఎలా వాడుకోవాలి? అనే దానిపై కేంద్రీకరించాలన్నారు. ప్రకృతిలో వ్యర్థాలను తగ్గించే దిశగా కృషి చేస్తూ రోజూ వెలువడే వ్యర్థాల నిర్వహణ చేయకపోతే పరిసరాలన్నీ కలుషితమయ్యే అవకాశముందన్నారు. జిల్లా సైన్స్ అధికారి చాడ జైపాల్ రెడ్డి, జిల్లా అకాడమిక్ కో ఆర్డినేటర్ కె.అశోక్ రెడ్డి, డిసిబి సెక్రటరీ ఎం.స్వదేశ్ కుమార్, జిల్లా ప్లానింగ్ కో ఆర్డినేటర్ ఎం.శ్రీనివాస్, జిల్లా ఎన్‌జిసి కో ఆర్డినేటర్ విద్యాసాగర్, హెచ్‌ఎం భగవంత్, వాణినికేతన్ ప్రిన్సిపాల్ కోట లక్ష్మారెడ్డి, రిసోర్స్ పర్సన్ వంతడుపుల ఆంజనేయులు, భవన్ చందర్, తదితరులున్నారు. జమ్మికుంట జడ్పిహెచ్‌ఎస్‌కు మొదటి బహుమతి రూ.3 వేలు, రెండవ బహుమతి కెజిబివి తిమ్మాపూర్‌కు రూ.2 వేలు, మూడవ బహుమతి జడ్పిహెచ్‌ఎస్ కొత్తపల్లికి రూ. వెయ్యి నగదు బహుమతులను అందజేశారు.

# రైతులను భరోసా పేరుతో దగా చేసిండ్రు...

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

ప్రజాపక్షం/మంథని:ఏడాది పాలనలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క మాట నిలబెట్టుకోలేని రేవంత్ సర్కార్ మరోసారి రైతులను భరోసా పేరుతో దగా చేస్తోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రైతు భరోసా రూ.15వేలు ఇస్తామని హామీ ఇచ్చిన రేవంత్ సర్కార్ రూ.12వేలు మాత్రమే ప్రకటించడాన్ని నిరసిస్తూ బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు సోమవారం మంథని మండలం ఎగ్లాస్‌పూర్ గ్రామ శివారులోని ఓ రైతు పొలంలో కాంగ్రెస్ పార్టీ హామీ పత్రాలను బురదలో పాతర వేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అనేక వాగ్దానాలు, హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలను ప్రతి విషయం లోనూ మోసం చేస్తూనే వస్తుందన్నారు. రైతే రాజు అని చెప్పుకునే ఈ దేశంలో రైతులకు ఏ విషయంలోనూ ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదన్నారు. ఎన్నికల సమయంలో రైతు భరోసా పేరిట ఎకరాకు రూ.15వేలు ఇస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి ఏడాది తర్వాత రూ.12వేలు ఇస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల సమయంలో యాడ్స్ పేరిట కోట్లు ఖర్చు పెట్టిన సీఎం రేవంత్ రెడ్డి ఆ డబ్బులను రైతు భరోసా కింద రైతులకు ఇవ్వచ్చు కదా అని అన్నారు. అంతేకాకుండా హెలికాప్టర్‌లో తిరుగుతూ కోట్లు వృధా చేయకుండా కార్లలో తిరుగుతూ ఆ సొమ్ములతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయవచ్చని ఆయన తెలిపారు. అయితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుభరోసా ప్రకటించే సమయంలో మానిఫెస్టో చైర్మన్ సీఎం పక్కన ఎందుకు లేడని ఆయన ప్రశ్నించారు. మానిఫెస్టో కమిటి చైర్మన్‌గా అన్నీ తానే రాసానని, అన్ని పథకాలకు రూపకల్పన చేశానని గొప్పలు చెప్పిన మానిఫెస్టో కమిటి చైర్మన్ రైతు భరోసా కింద రూ.15వేలు కాకుండా రూ.12వేలు ప్రకటించే సమయంలో ఎక్కడకు వెళ్లాడో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రైతుభరోసా కింద రూ.15వేలతో ప్రజల్లోకి వస్తే స్వాగతం పలుకుతారని, అదే రూ.12వేలతో వస్తే మాత్రం ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలనపై దృష్టిపెట్టి ప్రజల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్, నాయకులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, రాజిరెడ్డి, కాపురబోయిన బాస్కర్, జంజర్ల శేఖర్, మంథని లక్ష్మణ్, లొడారి రాములు, చంద్రమౌళితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలి

### పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి : కేంద్రప్రభుత్వం పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని,పాత పెన్షన్ పథకం ను పునరుద్దరణకు పీ.ఎఫ్.ఆర్.డి.ఎచట్టాన్ని రద్దు చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు.సోమవారం తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దుపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ గౌరవ భృతిగా ప్రతి నెల పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ పై కేంద్రం ఆదాయపు పన్ను రద్దు చేయాలన్నారు. తమ తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో గత పదేళ్లుగా ప్రధాన మంత్రి,కేంద్ర ఆర్థికమంత్రి లకు పోస్టు కార్డుల ద్వారా వినతులు రాసి పంపిస్తున్నామన్నారు.ఢిల్లీ వెళ్లి పలు మార్లు జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేసి కేంద్ర మంత్రులను కలిసి పెన్షనర్లకు ప్రతి నెలా ఇచ్చే గౌరవ



భృతి పెన్షన్ పై ఆదాయపు పన్ను రద్దు చేయాలని కోరామన్నారు. టీ పెన్షనర్స్ జిల్లా శాఖ కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్ రావు, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,నాయకులు ఎం.డి.ఇక్బాల్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,కార్యదర్శి సొదరి దుబ్బేశం,మల్యాల అధ్యక్షుడు ఎం.డి. యాకూబ్,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,వివిధ మండలాల పెన్షనర్ల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం తీరని ద్రోహం

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:రైతులకు ఇస్తామని ఎగ్గొట్టిన రైతు భరోసా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని తెలంగాణ చౌక్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణ మాట్లాడుతూ కేసిఆర్ రైతు బంధువు అయితే రేవంత్‌రెడ్డి రాబందు అని అన్నారు. కాంగ్రెస్ అంటేనే మోసం అని, రైతులకు తీరని ద్రోహం చేసిందన్నారు. రైతు భరోసాతో కాంగ్రెస్ నైజం మరోమారు రుజువయ్యిందన్నారు. రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి యేడాది పూర్తయ్యాక రూ.12 వేలు ఇస్తామని చెప్పి దగా చేశారన్నారు. రైతులను దగా చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకులు ముక్కు నేలకు రాయాలన్నారు. మాట తప్పిన రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డితో సహా అందరూ తెలంగాణ రైతులకు క్షమాపణలు చెప్పాలన్నారు. హామీలన్నీ బూటకమేనని తేలిపోయిందన్నారు. బాధ్యత లేని మంత్రులు చెప్పేవన్నీ కాకి లెక్కలేనని స్పష్టమయ్యిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.10 వేలు ఇస్తే బిచ్చం అన్నారని గుర్తు చేశారు. రాహుల్ ప్రస్తుతం తెలంగాణ వచ్చే దమ్ముందా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై దుష్ప్రచారం చేస్తున్నారని, రెవెన్యూ మిగులు రాష్ట్రంతో అప్పగించామన్నారు. రైతు బంధు బకాయిలతో సహా ఎకరానికి రూ.15 వేలు ఇచ్చే వరకు వదలబోమన్నారు. కార్యక్రమంలో మేయర్ సునీల్‌రావు, మాజీ ఎమ్మెల్యే నారదాసు లక్ష్మణ్ రావు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, బిఆర్‌ఎస్ కార్పోరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లు, కొత్తపల్లి మున్సిపల కౌన్సిలర్లు, కరీంనగర్ రూరల్ మండల బిఆర్‌ఎస్ అధ్యక్షుడు,నాయకులుషౌకత్,వాజిద్,చందు, నవాజ్ లున్నారు.

## అయ్యప్ప మహాపడిపూజలో మండల అధ్యక్షుడు

ప్రజాపక్షం/ముత్తారం :పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన అయ్యప్ప మాల ధరించిన బొడ్డు సారయ్య నివాసంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ గీతారాణి హాజరై స్వాములతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం బాలాజీ గీతారాణి మాట్లాడుతూ అయ్యప్ప మాల ధారణ ద్వారా స్వాములు దేహ, మనసు శుద్ధి జరుగుతుందని ప్రజల్లో ప్రత్యేకమైన భక్తిశ్రద్ధలు పెంపొందించబడతాయని తెలియజేశారు. మాల ధారణ చేసిన స్వాములందరు అయ్యప్ప దర్శనానికి క్షేమంగా వెళ్లి రావాలని కోరుకుంటున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అకోజ్ అశోక్ చారి,లక్కం ప్రభాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మహా పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

ప్రజాపక్షం/నిజాంసాగర్:జుక్కల్ మండలకేంద్రంలో సోమవారం అయ్యప్ప మాలాధరుల ఇరుముడి మహా పడిపూజ కార్యక్రమాన్ని అయ్యప్ప స్వాములు ఘనంగా నిర్వహించారు. ఈ పడిపూజ మహోత్సవంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొని ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ మనకు ఉన్న సమయంలో కొంత సమయాన్ని దైవ స్మరణకు కేటాయించాలని, దైవ స్మరణ చేసి సన్మార్గం పొందాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు సిఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.

## తహసీల్దార్ ఆధ్వర్యంలో ప్రజావాణి

ప్రజాపక్షం/పిట్లం:పిట్లం మండలకేంద్రంలో సోమవారం నాడు తహసీల్దార్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో తహసీల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజావాణిలో చిన్నకొడప్గల్ కాలనీ వాసులు 592/12 ఇంటికి జాతీయ రహదారి 161 పక్కన మిషన్ భగీరథ నీరు గత 8 నెలలుగా రావడం లేదని, దీని వలన కాలనీవాసులకు తీవ్ర ఇబ్బందులు ఉన్నాయని, అట్టి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కమలాకర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 9న మైనార్టీ కమిషన్ చైర్మన్ రాక

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:రాష్ట్ర మైనార్టీ కమీషన్ చైర్మన్ తారిక్ అన్సారీ ఈనెల 9న నిజామాబాద్ పర్యటనకు విచ్చేస్తున్నారని అధికార వర్గాలు తెలిపాయి.ఉదయం 10 గంటలకు ఆయన జిల్లా అధికారులతో సమావేశం కానున్నారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటల వరకు మైనార్టీ వర్గాల వారి నుండి విజ్ఞాపనలు స్వీకరిస్తారని అధికారులు తెలిపారు.

## కార్మిక వ్యతిరేక విధానాలపై రైల్వే ఉద్యోగుల నిరసన

ప్రజాపక్షం/రామగుండం : కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రామగుండం రైల్వేస్టేషన్‌లోని క్రూ లాబీ కార్యాలయం ఎదుట ద.మ.రై. మజ్దూర్ యూనియన్ రామగుండం బ్రాంచి ఆధ్వర్యంలో సోమవారం రైల్వే ఉద్యోగులు, కార్మికులు నిరసన ప్రదర్శన చేపట్టారు. డి.ఎ.లో రన్నింగ్ ఎలవెన్సును 50 శాతం కలపాలి, ఎవలెపి రిస్క్ అలవెన్స్ మంజూరు చేయండి, రన్నింగ్ అలవెన్స్‌పై 70 శాతం పన్ను మినహాయింపు, భద్రతా పరికరాలు, డిటోనేటర్ల కోసం టూల్‌కిట్‌ను లోకోలో అందించాలి, జీవిత భాగస్వామి బదిలీ కేసులను అత్యవసరంగా రిలీవ్ చేయాలనే పలు డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. యూనియన్ చైర్మన్ రామారావు, ప్రధాన కార్యదర్శి ఒ.వై.స్వామి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆర్అండ్ఆర్ ప్లాట్ల కబ్జాపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాపక్షం/అంతర్గాం : పెద్దపల్లి జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు భూనిర్వాసిత గ్రామమైన అంతర్గాం మండలం మూర్మూర్‌లో ఆర్ అండ్ ఆర్ కాలనీ నివాస ప్లాట్ల కబ్జాపై సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు ప్రజావాణి ద్వారా ఫిర్యాదు చేసినట్లు గ్రామ యువకులు తెలిపారు. ఖాళీ ప్లాట్లను బై1, బై2గా అక్రమించి ఇండ్ల నిర్మాణాలు చేపడ్తున్నారని చెప్పడంతో కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకొని ఖాళీ ప్లాట్లను స్వాధీనం చేసుకుంటామని కలెక్టర్ హామీనిచ్చినట్లు తెలిపారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ పరిహారం సగం పొందిన నిర్వాసితులకు మిగిలిన ఖాళీ ప్లాట్లు కేటాయించాలని కోరినట్లు తెలిపారు.

## సిసి కెమారాలు ధ్వంసం చేసిన వ్యక్తుల అరెస్టు



ప్రజాపక్షం/గోదావరిఖని : గోదావరిఖని హనుమాన్‌నగర్ వీధిలో మద్యం మత్తులో అకారణంగా సిసి కెమారాలు, ఆటోను ధ్వంసం చేసిన కేసులో తాండ్ర విశ్వతేజ, గద్దం అరుణ్‌కుమార్, పట్ల సాయి తేజలను సోమవారం అరెస్టు చేసినట్లు గోదావరిఖని ఒకటో పట్టణ సిఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. విశ్వతేజ తన పుట్టినరోజు పురస్కరించుకొని స్నేహితులకు విందు పార్టీ ఇచ్చినట్లు తెలిపారు. ఘటన జరిగిన ప్రదేశంలో సిసికెమారా ఆధారంగా ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినటుసిఐ తెలిపారు.

# ప్రజలకు స్వచ్ఛందంగా పోలీసు సేవలు

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** జిల్లా ప్రజలు స్వచ్ఛందంగా పోలీసుల సేవలను వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల అన్నారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ప్రజల సమస్యలను తెలుసుకొని వారి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యలపై ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు.

# బఫర్ జోన్ ఎఫ్ టిఎల్ సరిహద్దులతో చెరువును పునరుద్ధరించాలి

**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:** ధర్మసాగర్ చెరువు పై అనేకసార్లు ఫిర్యాదులు చేసిన స్పందించకపోవడం గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఎంత నష్టం జరిగిందని కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ మాట్లాడుతూ ధర్మసాగర్ చెరువు పై నిర్మించిన వాకింగ్ ట్రాక్ ను తొలగించి ఎస్‌టి ఎల్ జఫర్ జోన్లను పరిగణలోకి తీసుకొని చెరువును విస్తరించి సందికించాలి.చెరువును పూజించి నిర్మించిన వాకింగ్ ట్రాక్ తో నీటి నిలువల స్థాయి తగ్గిపోయింది.దీంతో వేసవి కాలంలో భూగర్భ జలాలు పాతాళానికి చేరుతున్నాయి.గాజులపేట్ ప్రాంతంలో నీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి.కోట్లు వెచ్చించి నిర్మంచిన వాకింగ్ బ్రాక్ తో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదు.ప్రస్తుతం ఆది నిరుపయోగంగా మారింది.ఆసాంఘిక కార్యకలాపాలకు నిలయం అయింది రాత్రి వెళ్లలో లైట్లు వెలగడం లేదు.పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి.మందుబాబులకు,ఇతర అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారుతుంది.చెరువు కట్టను అనుకునే నిర్మాణాలు చేపడుతున్నారు.దీంతో రాబోయే రోజుల్లో ఇబ్బందికర పరిస్థితిలో ఎదురయ్యే అవకాశం ఉంది ధర్మసాగర్ చెరువును వ్యవసాయ సాగు కోసం,భూగర్భ జలాల పెంపు కోసం నిర్మించారు.విట్టణ విస్తరణలో భాగంగా చెరువు నడిబొడ్డు లోకి వచ్చింది. చెరువు పై నిర్లక్ష్యం చేయడంతో అక్రమణలు చోటుచేసుకున్నాయి.బఫర్ జోసీ,ఎఫ్ ఎల్ లాంటివి పట్టించుకోకుండానే అధికారులు అండదండగా ఉండడంతో నిర్మాణాలు జరిగాయి.దీంతోపాటు చెరువును అభివృద్ధి చేస్తామంటూ కోట్ల రూపాయలు ఖర్చు చేసి చెరువు సరిహద్దులను కుచించి ట్రాక్ నిర్మించారు.వాకింగ్ ట్రాక్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినప్పటికీ దాని నిర్వహణ బాధ్యతను విస్మరించడంతో ప్రస్తుతం అది ప్రజలకు వినియోగకరంగా ఉండడం లేదు పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రాని వాకింగ్ బ్రాక్ ను తొలగించి చెరువుకు పూర్వవైభవం తీసుకురావాలి.హైదరాబాద్ తరహాలో చెరువులను సందకించాలి చెరువు సహజత్వాన్ని కాపాడాలి.ఎఫ్.టీ.ఎల్,బఫర్ జోన్ లను పరిగణటకు తీసుకోని చెరువును పునరుద్ధరించాలి చెరువులో వచ్చే కాలువలు,అలాగే చెరువు నీటిని బయటకు తీసుకళ్ల కాలువలను పునరుద్ధరించి చెరువుకు పూర్వ వైభవం తీసుకు రావాలి.

# ఆశ చూపి ఆగం చేశారు..



**ప్రజాపక్షం/చెన్నూరు :** అధికారంలోకి వచ్చేందుకు నాడు అడ్డగోలు హామీలతో రైతులకు ఆశ చూపి నేడు అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు మరిచి రైతులను ఆగం చేస్తున్నాడని బిఆర్‌ఎస్ చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజా రమేష్ అన్నారు. రైతు భరోసా 12వేల ప్రకటనపై ఆందోళన వ్యక్తం చేస్తూ చెన్నూరు బిఆర్‌ఎస్ శ్రేణులు రైతులతో కలిసి సోమవారం రోజున చెన్నూరు తెలంగాణా తల్లి విగ్రహం ఎదుట రాస్తారోకో చేసి ఆందోళన నిర్వహించారు. అనంతరం రాజా రమేష్ మాట్లాడుతూ రైతు భరోసా పేరిట సిఎం రేవంత్ రెడ్డి అన్నదాతలను దగా చేసారని, ఏటా 15వేల రూపాయల రైతు భరోసా ఇస్తామని ఏడాది పాటు ఊరించి చివరికి 12వేలే ఇస్తామని ప్రకటన చేయడం ధారుణం అని మండిపడ్డారు. రైతుల ఆశలపై నీరు చల్లి ముఖ్యమంత్రి చేసిన మోసానికి నిరసనగా చెన్నూరు నియోజకవర్గ కేంద్రంలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, అందులో భాగంగానే రైతులతో కలిసి కాంగ్రెస్ హామీ పత్రాలను, రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని దహనం చేశామని తెలిపారు. మాయ మాటలు చెప్పి రైతన్నల ఓట్లు వేసుకొని అధికారంలోకి వచ్చినాక మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ నేతలు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎంఎల్ఏలు రాష్ట్ర రైతాంగానికి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఒక్క రైతన్నకు ఎకరానికి 15వేల రూపాయలు చొప్పున రైతు భరోసాను అమలు చేయాలని, లేని పక్షంలో తెలంగాణ రాష్ట్ర రైతాంగం పక్షాన ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తూనే ఉంటామని రాజా రమేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు మంత్రి బాపు, మోతె తిరుపతి, మల్లెల దామోదర్ రెడ్డి, ఎండి నవాజోద్దీన్, రాంలాల్ గిల్డా, సాధనబోయిన కృష్ణ, కలగూర రాజ్ కుమార్, అయిత సురేష్ రెడ్డి, రెవెల్లి మహేష్, బోగే భారతి పలువురు రైతులు పాల్గొన్నారు.

# సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/మంచిర్యాల:** జిల్లాలో ఈ నెల 9వ తేదీ నుండి నిర్వహించనున్న సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు మీసేవలో నిర్ణీత తేదీలలో ఫ్లాట్ బుక్ చేసుకుని, నూతన సర్టిఫికెట్, కాలపరిమితి పూర్తి అయిన వారు రెన్యువల్ కొరకు సకాలంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించే సదరం శిబిరాలకు హాజరు కావాలని తెలిపారు. ఈ నెల 9, 17, 22, 30 తేదీలలో శారీరక వికలాంగులుఆర్థో (60), 20వ తేదీన మూగ, చెవుడు (50), 24న కంటిచూపు (25), 28న మానసిక వికలాంగులు (50) లకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మీసేవ కేంద్రంలో స్లాట్ బుక్ చేసుకొని వెయింట్ లిస్టు నందు ముందు ఉన్న వారి మొబైల్ నంబరు సదరం క్యాంపు రావలసిన తేది మెసేజ్ వస్తుందని, మెసేజ్ వచ్చిన వారు మాత్రమే కేటాయించిన తేదీలలో సదరం శిబిరానికి సంబంధిత పత్రాలతో హాజరు కావాలని తెలిపారు. సదరం ధృవపత్రం కాల పరిమితి ముగిసి రెన్యువల్ కొరకు ఈ నెల 8వ తేదీన ఉదయం 11.30 గంలకు మీసేవలో స్లాట్ బుక్ చేసుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, అభ్యర్థులు సకాలంలో శిబిరానికి హాజరై సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# రూ.12000 ఇస్తానన్న హామీ మాట నిలబెట్టు కోవాలి



**ప్రజాపక్షం/బైంసా:** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయలని జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు సుంకేట మహేష్ బాబు డిమాండ్ చేశారు.ఈ సందర్ధంగా ఆటో డైవర్స్‌కు 12000 రూ.ఇవ్వాలని ఆట్ డైవర్స్ మీతో విన్నవించు కోవడం జరుగుతుంది.ఎందుకంటే ప్రభుత్వ ఫ్రీ బస్ సౌకర్యం కల్పించి,మా బతుకులు ఆగమాగం చేసింది.కనీసం మాకు పని లేక పోవడం వల్ల అర్థంతరంగా రోడ్డు,పై వస్తామని మా కుటుంబాలు చిన్న భిన్నం అవుతాయని కూడా ఆలోచన చేయలేదు.12000 రూ.ఇస్తానని హామీ ఇచ్చి సంవత్సరం కాలం గడిచిన ఇప్పటి వరకు దాని ఊసు ఎత్తలేదు.రోజుకు దాదాపు 20 కి.మి.ల దూరం ప్రయాణం చేస్తు ఆకలితో అలమటిస్తూ,పెరిగిన పేట్రోల్,డిజిల్ ధరలను తట్టుకుంటు కొంత డబ్బును సంపాదించుకుందామని అనుకుంటే పెట్రిల్,డిజిల్ కె ఉన్న కష్టమంతా పోతుంది,మా పిల్లల భవిష్యత్,చదువులు,ఆరోగ్య పరిస్థితుల గురించి చెప్పే అవసరం లేదు.కాబట్టి ప్రభుత్వం వెంటనే అసెంబ్లీ సమావేశం పెట్టి వారికి న్యాయం చేయలని కోరుతున్నం.లేని యేడల భవిష్యత్ లో పోరాటం చేయడానికి సిద్ధంగావున్నాం.ఈ కార్యక్రమంలో ఎస్‌కె.పాష,సిందే గణేష్,ముత్యం,మహేందర్,లక్ష్మ ణ్,రతన్,విట్టల్,సల్మాన్,రఫీ,రవి,నరేష్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ మ్యాథ్ ఒలంపియాడ్ టెస్ట్ టాపర్స్‌కు ఘనంగా సన్మానం




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** విద్యార్థులకు గణిత శాస్త్రం ద్వారా ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చని,గణితంలో నైపుణ్యం పొందిన వారు ఏ పోటీపరీక్షలో నైనా సులభంగా విజయం సాధించగలుగుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టక వి.నరేందర్ రెడ్డి అన్నారు.నిర్మల్ పట్టణంలో ఆదర్శనగర్ లోని ఆల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో అల్ఫోర్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి రాష్ట్రస్థాయి ఆల్ఫోర్స్ గణిత మ్యాథ్ ఒలంపియాడ్ టెస్ట్‌లో రాణించిన నిర్మల్ ప్రాంత విద్యార్థులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు రామానుజన్ అద్భుతాలు సృష్టించి యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షింప చేసి ప్రత్యేక స్థానాన్ని కైవసం చేసుకున్నారని ప్రశంసిస్తూ వారు చేసిన సేవలు చిరస్మరణీయమని,గణిత శాస్త్రవేత్తలకు మార్గదర్శకమని చెప్పారు.బాల్యంలోనే గణితంలో అద్భుతాలు సృష్టించవచ్చని తన మేధస్సుతో నిరూపించిన్నువంటి గొప్ప గణిత శాస్త్రవేత్త మన భారత దేశంలో జన్మించడం చాలా హర్షించదగ్గ విషయమని,గణిత శాస్త్రానికి గొప్ప దిక్సూచి అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు.ఈ కార్యక్రమంలో భాగంగా రామానుజన్ విశిష్టతను తెలియజేసే అటువంటి ప్రదర్శించిన నృత్యాలు ఆలోచింపచేసాయి.రామానుజన్ కి విచ్చేసిన వారందరు ఘనంగా నివాళులు అర్పించి వారు చేసిన సేవలను కోనియడారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, తల్లిదండ్రులు విద్యార్థులు, పాల్గొన్నారు.

# నిండు ప్రాణాన్ని కాపాడిన పోలీసులు...



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** డయల్ 100 ద్వారా ఫోన్ నిండు ప్రాణాన్ని పోలీసులు కాపాడిన ఘటన ఆదివారం అర్ధరాత్రి ఖానాపూర్ పట్టణంలో జరిగింది.పోలీసుల వివరాల ప్రకారం ఆదివారం రాత్రి ఎల్లాపూర్ గ్రామానికి చెందిన బక్కన్న కుటుంబ సమస్యలతో బాధపడుతూ ఇంట్లో గొడవపడి బయటకు వెళ్లి నేను చనిపోతున్నాను అని చెప్పి ఫోన్ చేయగా,కుటుంబ సభ్యులు డయల్ 100 కు సంప్రదించగా,అందించిన బ్లూ కోర్టు సిబ్బంది రాజు,హోంగార్డ్ రమేష్ బాధితుని మొబైల్ లొకేషన్ ఆధారంగా అదుపులోకి తీసుకుని కుటుంబ సభ్యులకు అప్పజెప్పి కౌన్సిలింగ్ ఇచ్చారు.దీంతో ఎస్పీ జానకి షర్మిల సిబ్బందిని అభినందించారు.

# అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/బైంసా:** బైంసా మండలంలోని పెండ్ పెల్లి గ్రామంలో ముత్యాలమ్మ దేవత 4వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారికి ఆలయ పూజరులు వేద పండితులు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని ప్రజలకు అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.అనంతరం గ్రామ ప్రాథమిక పాఠశాలో,గ్రామ అభివృద్ధి కమిటీ,ఉపాధ్యాయుల విన్నపం మేరకు ప్రహరీ గోడ,అదనపు గదుల,కల్చరర్ స్టేజ్,పలు సంక్షేమ కార్యక్రమాలు దశాల వారిగా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు,గ్రామ అభివృద్ధి కమిటీ,కార్యకర్తలు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన కళాశాల ఆరోగ్యకరమైన అలవాట్లు..

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్:** దిలావర్ పూర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యం,మూర్తిమత్వం వికాసం కోసం ఆరోగ్యకరమైన కళాశాల ఆరోగ్యకరమైన అలవాట్లు ప్రత్యేక కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు.అందులో భాగంగా వారం రోజుల పాటు విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి సోమవారం నుంచి 10.01.25 వరకు ప్రత్యేక సెమినార ఏర్పాట్లు చేయడం జరిగింది.అందులో భాగంగా సోమవారం రోజున వ్యక్తిగత పరిశుభ్రత అంశం,మంగళ వారం వారం పోషణ పై వివరణ,బుధవారం మానసిక ఒత్తిడిని తగ్గించడం ఎలా,గురువారం మాదక ద్రవ్యాల నిర్మూలన,శుక్ర వారం మూర్తిమత్వం వికాసం,సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు,ఈరోజు తెలుగు అద్యాపకులు టి.విష్ణువర్ధన్ వ్యక్తిగత పరిశుభ్రత అనే అంశంపై మాట్లాడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.సుదర్శన్,అధ్యాపకులు పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షుడికి ఘన స్వాగతం..

**ప్రజాపక్షం/నేరడిగొండ :** అదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ఏఐసీసీ జాతీయప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి దీపదాస్ మున్షి,టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు నేరడిగొండ టోల్ పాజా వద్ద బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్,ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు గజమాలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆదిలాబాద పయనమయ్యారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి




ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర దరఖాస్తులను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు,సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.శాఖల వారీగా ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు.దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు.ప్రజావణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ,ఇప్పటివరకు జిల్లాలలో 91.62 శాతంద ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తిచేయడం జరిగిందని తెలిపారు.మిగిలిన సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జాతీయ రహదారి భద్రతా మసోత్సవాల్లో భాగంగా మండల స్థాయి అధికారులు ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.కెజిబివి లను సంబంధిత అదికారులంతా ఎప్పటికప్పుడు తానికిచేస్తూ నివేదికలను అంజేయాలన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్,ఆర్డీఓ రత్న కళ్యాణి,వివిధ శాఖల అధికారులు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ప్రభుత్వాన్ని నమ్మాలంటే భయంగా ఉంది

ప్రజాపక్షం/మామడ: నిర్మల్ జిల్లా మామడ మండలంలో పర్యటించిన బి.ఆర్.ఎస్ నిర్మల్ జిల్లా ఇంచార్జ్ రాంకిషన్ రెడ్డి రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పూటకు ఒక మాట మారుస్తూ రైతులను మోసం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి దొంగ హామీలు ఇచ్చి అధికంలోకి వచ్చారని,క్షణానికి ఒక్కోలా మారిపోతున్నారని,రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తానని చెప్పి ఇప్పుడు కేవలం రూ.12 వేలు ఇస్తాననడం రైతులను దగా చేయడమే అవుతుందని విమర్శించారు.ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు పాకాల చంద్రశేఖర్ గౌడ్ నాయకులు సాగర్ రఘు శ్రీనివాస్ కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## సహకార సంఘంలో చోరీ..



ప్రజాపక్షం/తలమడుగు : మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఆదివారం రాత్రి గుర్తుతెలియని దుండగు చొరబడి తాళం పగలగొట్టి సంఘంలో గల దాదాపు 50వేల రూపాయలు నగదును దోచుకెళ్ళినట్లు సిబ్బంది తెలిపారు.సోమవారం ఉదయం సిబ్బంది విధులకు హాజరుకాగా,సంఘన సంబంధించిన కార్యాలయా తలలో పగల గొట్టి ఉండగా సిబ్బంది కార్యక్రమంలోనికి వెళ్లి చూడగా కార్యాలయంలో ఎరువులు విక్రయించగా వచ్చిన 50 వేల రూపాయలు దుండగులు తీసుకెళ్లినట్లు సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు.వెంటనే స్పందించిన ఎస్సై అంజమ్మ ఉన్నతాధికారుల సంమచారం అందించి క్లూస్ టీమ్ ను పంపించగా క్లోజ్ టీం కార్యానికి చేరుకొని వేలిముద్రను ఇతర వాస్తవాటిని సేకరించారు.కాగా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

## సైకిల్ పోలో ఛాంపియషిప్ పోటీలకు తిర్యాణి విద్యార్థి ఎంపిక




ప్రజాపక్షం/తిర్యాని: బెంగాల్ రాష్ట్రం లోని రానాఘాట్ లో ఈ నెల 11 నుండి 15 వరకు జరిగే జాతీయ స్థాయి సైకిల్ పోలో ఛాంపియన్ షిప్ పోటీల కు తిర్యాని ఆశ్రమ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి కర్పెత నాగేశ్వర్ ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శంకర్, వ్యాయామ ఉపాధ్యాయుడు జి.లక్ష్మ ణ్‌లు తెలిపారు. గత సంవత్సరం సెప్టెంబర్ లో కరీంనగర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో కర్పెత నాగేశ్వర్ అత్యుత్తమ ప్రదర్శన కనబరచి ఈ జాతీయ పోటీలుకు ఎంపిక అయినట్లు వారు తెలిపారు. కాగా కర్పెత నాగేశ్వర్ ను డిడి రమాదేవి, డిఎస్ఓ మీనారెడ్డి,ఎసిఎంఒ ఉద్ధవ్, ఎటిడిఒ చిరంజీవి, పాఠశాల సిబ్బంది, అభినందించారు.

## టిఎస్ఎస్పి పోలీస్ ట్రైనింగ్ పూర్తిచేసిన వినోద్‌కు సన్మానం



ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం చింతగూడ గ్రామానికి చెందిన మోర్లె వినోద్ అనే యువకుడు తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ (టిఎస్ఎస్పి) పోలీస్ ట్రైనింగ్ పూర్తి చేసి స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా సోమవారం గ్రామస్థులు, కుటుంబ సభ్యులు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వినోద్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. మిఠాయి తినిపించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి, మాజీ సర్పంచ్ ఆత్రం సంజీవ్, గ్రామస్థులు చంద్రయ్య, భీమ్‌రావు, రమేష్, శ్రీను, గోపాల్, శ్యామ్‌రావు, నారాయణ, సాయి, సాగర్, కృష్ణ, దేటి రమేష్‌బాబు, రవి,ఆకాష్, పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించలేక సమావేశాలు వాయిదా



ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించలేక సమావేశాలను కొన్ని సంఘాలు వాయిదా వేస్తున్నాయని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి ఆరోపించారు. సోమవారం ఏరియా లోని ఆర్‌కె6 గనిలో ఫిట్ సెక్రటరీ సాయిళ్ళ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ద్వార సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై ప్రసంగించారు. నవంబర్‌లో డైరెక్టర్ పా వద్ద జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో కార్మికుల ముఖ్య కోరికలను చర్చించలేదని సిఎండి వద్ద చర్చిస్తామని చెప్పి నెల రోజులు గడిచినప్పటికి ఆ సమావేశాలు జరుపలేదని విమర్శించారు. కార్మిక సమస్యలపై ఏమాత్రం పట్టింపు ఉన్న వెంటనే సిఎండితో స్ట్రక్చర్ సమావేశం ఏర్పాటు చేసి రిటైర్డ్ కాబోతున్న కార్మికులకు సొంతింటి పథకం, ఆదాయ పన్నుతో నష్టపోతున్న కార్మికులకు భరోసా కల్పించేలా, అలవెన్సుపై ఐటి మాఫీ, విజిలెన్స్ పెండింగ్ కేసులతో ఇబ్బంది పడుతున్న మారుపేర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, సంస్థకు రావాల్సిన బకాయిల చెల్లింపుకై యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి ప్రభుత్వంతో వసూలు చేయించేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు గుల్ల బాలాజీ, మందమర్రి బ్రాంచ్ అధ్యక్షులు వెంకటస్వామి, ఆర్‌జి 1 అధ్యక్షులు ఆరేపల్లి రాజమౌళి, నరహరి ఎస్ఆర్‌పి బ్రాంచ్ ఆర్గనైజర్ వెంగళ శ్రీనివాస్, బ్రాంచ్ నాయకులు కస్తూరి చంద్రశేఖర్, ఆషాడం రమేష్, మాదాసు విజయ్, ఇతినేని వెంకటేష్ , పేరుక సదానందం, శ్రీపతి బానేస్, రాకేష్, బోడకుంట శంకర్ పాల్గొన్నారు.

## ఉద్యోగులు క్రీడల్లో నైపుణ్యం పెంచుకోవాలి

ప్రజాపక్షం/శ్రీరాంపూర్: ఉద్యోగులందరూ రోజువారి ఉద్యోగాన్ని నిర్వర్తిస్తూనే క్రీడలలో నైపుణ్యాన్ని పెంపొందించుకొని ముందుకు వెళ్లాలని శ్రీరాంపూర్ ఏరియా జిఎం ఎల్.వి సూర్య నారాయణ సూచించారు. వర్క్స్ పీపుల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ శ్రీరాంపూర్ ఏరియా 202425 వార్షిక బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఏరియా డిజిఎం పర్సనల్ పి. అరవిందరావు అధ్యక్షతన సిఇఆర్ క్లబ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనరల్ మేనేజర్ ఎల్‌వి. సూర్యనారాయణ విచ్చేసి క్రీడలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు వివిధ క్రీడలలో పాల్గొని, సింగరేణి వ్యాప్తంగా నిర్వహించే పోటీల తో పాటుగా కోలిండియాలో నిర్వహించే పోటీలలో పాల్గొనడం సంతోషకరమన్నారు. క్రీడలలో పాల్గొన్న ఉద్యోగులు చురుకుగా ఉంటారని అన్నారు, క్రికెట్, ఫుట్‌బాల్, వాలీ బాల్ కంపెనీ స్థాయిలో గెలిచినందుకు అభినందించారు. కోల్ ఇండియా స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన ఎం. అజయ్ (55 కేజీల బాడీ బిల్డింగ్ ), బ్రాంజ్ మెడల్ సాధించిన ఈశ్వర చారి, వెంకటేశ్వరరావు (టేబుల్ టెన్నిస్ డబుల్స్ )లను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్ఓటు జిఎం ఎన్. సత్య నారాయణ, డిజిఎం పర్సనల్ పి. అరవిందరావు మాట్లాడుతూ సంస్థలో పనిచేస్తూ క్రీడలలో ఆసక్తి కలిగి పోటీలలో పాల్గొని గెలుపొందడం శ్రీరాంపూర్ ప్రాంతానికి గర్వకారణమని అభినందించారు. ఏరియా లోని ఉద్యోగులకు క్రీడలలో పాల్గొనడానికి కావలసిన అన్ని సదుపాయాలను యాజమాన్యం కల్పిస్తుందన్నారు. మున్ముందు ఎక్కువ సంఖ్యలో ఉద్యోగులు అవకాశాలను సద్వినియోగం చేసుకొని పోటీలలో పాల్గొని గెలుపు పొందాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రెటరీ బాజీ సైదా, ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ టి. శ్రీనివాస్, సెక్యూరిటీ ఆఫీసర్ జక్కా రెడ్డి, పిఒ పి. కాంతారావు, స్పోర్ట్స్ హానరరీ సెక్రటరీ పాల్ సృజన్, స్పోర్ట్స్ సూపర్వైజర్ చాట్ల అశోక్, చంద్రమోహన్, భద్రి బుచ్చయ్య, నరసయ్య, తోట సురేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ చొరవతో మినీ స్టేడియం ఏర్పాటు

ప్రజాపక్షం/జైపూర్: జైపూర్ మండలంలోని ఇందారం మధ్యలో ఉన్న సింగరేణి స్థలంలో క్రీడ మైదానం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని సోమవారం రోజున టేజున మాజీ సర్పంచ్ గోని నరసయ్య ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి సింగరేణి జిఎంకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నూర్ శాసనసభ్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి గత శాసనసభ ఎన్నికల్లో యువతకు గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు క్రీడా మైదానం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం సంతోషకరం అని అన్నారు. గ్రామం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని. గత పది సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి గత 12 నెలల్లో జరిగిందని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సత్యనారాయణ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితకు తేనెటీ విందు..

ప్రజాపక్షం/నేరడిగొండ: ఉమ్మడి అదిలాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన ఎమ్మెల్సీ కవితకి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కుటుంబ సభ్యులతో నేరడిగొండలో ఉదయం ఘన స్వాగతం పలికి ఆయన స్వగృహంలో తేనేటీ విందు ఇచ్చారు.అనంతరం భారీ కాన్వాయ్‌తో ఇంద్రవెల్లి అమర వీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించి తమ పర్యటన కొనసాగించారు.

## అంగన్వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలి..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నేరవేర్చాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సురేష్ అన్నారు.సోమవారం ఆయన మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లకు గత ఎనిమిది నెలలుగా వేతనాలను మంజూరు చేయడం లేదని దీంతో టీచర్లు అంగన్వాడీ సిబ్బంది ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే వేతనాలను విడుదల చేసి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేనిచో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను విస్తృతం చేస్తామని హెచ్చరించారు.

## నూతన డైరీ క్యాలండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** నూతన డైరీ క్యాలండర్ 2025 ఆవిష్కరణకు ఉద్యోగులు తరలిరావలని జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్‌కుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. శ్రావ్యాగార్డెన్‌లో ఉదయం 11 గంటలకు క్యాలండర్, డైరీ ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్, నారాయణరెడ్డి, సంజీవయ్య, అతిక్ అహ్మద్, హుస్సేన్, దినేష్ బాబు, జాఫర్ హుస్సేన్, దినేష్‌బాబు, విశాల్, శశికాంత్‌రెడ్డి, సుజన్, ప్రవీన్‌రాజ్, ఆకుల ప్రసాద్, సుధాకర్, పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్

**ప్రజాపక్షం/కోటగిరి:** అధికారులు ఒకవైపు అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు, టిప్పర్లను సీజ్ చేస్తున్న పలువురు అక్రమార్కులు ఇంకా తమ అక్రమ ఇసుక దందాను ఆపడం లేదు. నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం సుంకిని గ్రామ శివారు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా ఆ ట్రాక్టర్లను రెవెన్యూ, పోలీస్ అధికారులు పట్టుకున్నారు. ఆ రెండు ట్రాక్టర్లను రవాణ శాఖ అధికారులకు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. అధికారులు అక్రమ ఇసుక రవాణా చేసే వాహనాలకు నామమాత్రంగా జరిమానాలు వేయడంతో అక్రమార్కులు తమ అక్రమ ఇసుక దందాను ఆపడం లేదనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. అధికారులు అక్రమ దందా చేసే వాహనాలకు భారీ జరిమానాలు విధించి, అక్రమ ఇసుక దందాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎమ్మెల్సీ ఫర్నిచర్ స్టోర్ ప్రారంభం

**ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధి:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్లో గల సాయిబాబా టెంపుల్ ముందు శ్రీవిద్య ఫర్నిచర్, హోమ్ అప్లయెన్సెస్ స్టోర్స్ను సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రారంభించారు.కార్యక్రమంలోపాల్గొన్నవ మెల్సీతో పాటు జగిత్యాల డిఎస్‌పి రఘు చందర్,జగిత్యాల టౌన్ సిఐ వేణు గోపాల్, స్టోర్ యాజమన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు అండగా ఉంటా..

**ప్రజాపక్షం/బీర్‌పూర్:** జగిత్యాల జిల్లా మండలంలోని తుంగూర్ గ్రామంలో జెడ్ పిహెచ్ఎస్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బోర్డు పరీక్షల నిమిత్తం ప్రతిరోజు సాయంత్రం క్లాసుల్లో భాగంగాఅల్పాహారం అందించేందుకు ముందుకు వచ్చి పదివేల రూపాయలు శ్రీ కృష్ణ ఫౌండేషన్ అధ్యక్షులు ఓగుల అజయ్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని మన దేశానికి రాష్ట్రానికి గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని అన్నారు. ఎల్లవేళలా విద్యార్థిని విద్యార్థులకు ఏ సమస్య ఉన్న తాన దృష్టికి తీసుకువస్తే తానవంతు సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి , ఉపాధ్యాయబృందంసభ్యులురాకేష్ మల్లేష్ పాల్గొన్నారు

## ఎత్తిపోతల ప్రాజెక్టుతో 13 వేల ఎకరాలకు 'ఎల్లంపల్లి' నీరు

* రెండు వారాల్లో పనులు పూర్తి; ప్రారంభానికి సిద్ధం* పంపుహౌస్‌లను సందర్శించిన జిల్లా కలెక్టర్ శ్రీహర్ష



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ముర్మూర్ సమీపాన రూ.70 కోట్లతో చేపట్టిన ఎల్లంపల్లిరామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి సిద్ధంగా ఉందని, మరో రెండు వారాల్లో మిగిలి ఉన్న పనులను త్వరగా పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం కలెక్టర్ ముర్మూర్ సమీపాన ఎత్తిపోతల పథకానికి సంబంధించి పంపుహౌస్‌లను, ఇతర పనులను సందర్శించి పర్యవేక్షించారు. ఈ పథకం ద్వారా 13,396 ఎకరాల ఆయకట్టుకు ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. మూరుమర్ వద్ద ఉన్న పంపుహౌస్ ద్వారా 12,146 ఎకరాలకు, కుక్కలగూడూర్ వద్ద ఉన్న పంపుహౌస్ ద్వారా 1,250 ఎకరాల భూములకు సాగునీరు ఇవ్వనున్నట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని పనులు పూర్తయిన వెంటనే జిల్లా మంత్రి డి.శ్రీధర్‌బాబు వద్ద సమయం తీసుకొని ప్రాజెక్టును ప్రారంభించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట భారీ నీటిపారుదలశాఖ ఈఈ స్వామి, డీఈ శరత్‌బాబు, ఎఈఈ కార్తిక్, తహసీల్దారు తూము రవీందర్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## టౌన్ ప్లానింగ్ ఎసిపిని సస్పెండ్ చేయాలి; ఏఐవైఎఫ్ డిమాండ్



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం టౌన్ ప్లానింగ్ ఎసిపిని వెంటనే సస్పెండ్ చేయాలని, చర్యలు తీసుకోకుంటే నగరపాలక సంస్థ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య అన్నారు. సోమవారం గోదావరిఖని చౌరస్తా వద్ద టౌన్ ప్లానింగ్ అధికారి దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు అడ్డుకున్నట్లు తెలిపారు. కాశిపల్లిలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టున్నారన్నారు. శ్రీమయి హోటల్ వెనుకాల నూతన భవనాన్ని తొలగించాలని నగర కమిషనర్ జె.అరుణశ్రీకి ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. నగర పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్న వాటిని అడ్డుకోవడంలేదని, పైగా ఆ నిర్మాణాలు పూర్తయిన తర్వాత వాటికి జరిమానా విధిస్తూ అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు. అవినీతి అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాఖ్య జిల్లా అధ్యక్షుడు ఆరెపల్లి మానస్‌కుమార్, నగర కార్యదర్శి ఆశాల నవీన్, నాయకులు రాణవేణి సుధీర్, వినయ్, పోతరాజు నాగరాజు, నాగరాజు, నరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు

జగిత్యాల ఎం.ఎల్.ఏ డా. సంజయ్ కుమార్



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా ఆర్‌టిఏ కార్యాలయం తాటిపల్లిలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం 2025 సడక్ సురక్ష అభియాన్ జాగ్రత్త కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని వాహనదారులకు రోడ్డు ప్రమాదాలు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై దిశానిర్దేశం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం భారిన పడకుండా జాగ్రత్తలు పాటించడం ప్రతి ఒక్కరి భాధ్యత, బైక్, కారు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ ను పాటించాలని, జగిత్యాల నుండి చక్కగల్ వరకు బ్లాక్ స్పాట్ రోడ్డు వేయటం వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గాయని, జగిత్యాల నుండి అనంతారం వరకు సైతం బ్లాక్ స్పాట్ నాలుగు లైన్ల రహదారికి కృషి చేస్తున్నాని, మైనర్లు వాహనాలు నడపకుండా తల్లి దండ్రులు జాగ్రత్త వహించాలి. ప్రజా ప్రతినిధులు, అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టినా పాటించాల్సింది ప్రజలే అని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో డి.టి.ఓ శ్రీనివాస్, ఎంవిఐ వెంకన్న , ఎఎంవిఐ రామారావు, రియాజ్ ,నాయకులు నాదేం శంకర్, ఆంజనేయులు, యంఏ ఆరిఫ్, శ్రీకాంత్, అభి, గిరి, ఆర్‌టిఏ కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



**ప్రజాపక్షం / హుజురాబాద్ :** ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ పాఠశాల విద్యార్థుల సహకారంతో ట్రాఫిక్ రూల్స్‌పై వాహనదారులకు అవగాహన కల్పించారు. జమ్మికుంట కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకుండా వస్తున్న వాహనదారులను ఆపి గులాబీ పువ్వులను ఇచ్చి హెల్మెట్, సీటు బెల్ట్ ధరించి వాహనాలు నడపాలంటూ వినూత్నంగా అవగాహన కల్పించారు. అనుకోని ప్రమాదాలు సంబవించినప్పుడు అవే మనల్ని రక్షిస్తాయని విద్యార్థులు వాహనదారులకు సూచించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ నిబంధనల ప్రకారంగా వాహనాలను నడపాలని సూచించారు. వాహనాల వెంట ధృవీకరణ పత్రాలు ఉండాలని, మద్యం సేవించడం, ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం చేయరాదని సూచించారు.

## అక్రమ భూరికార్డులపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** అక్రమ భూ రికార్డును తొలగించాలని కరీంనగర్ రూరల్ మండల బొమ్మకల్ గ్రామానికి చెందిన తోట కిరణ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామంలోని సర్వే నెంబర్ 56లో 20 గుంటల భూమి మాత్రమే ఉండగా ప్రజాప్రతినిధులు, అధికారులు కుమ్మక్కై పక్కనే సర్వే నెంబర్ 28లో ప్రభుత్వ భూములను కబ్జా చేశారని ఆరోపించారు. 2023లో తహసీల్దార్ 1.12 గుంటల భూమి రికార్డులను మార్చి వేశారని ఆరోపించారు. మోఖాపై విచారణ జరిపి భూమి కబ్జాదారులను శిక్షించాలని కోరారు.

## స్వంత ఖర్చులతో విద్యార్థులకు అల్పాహారం

**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అల్పాహార కార్యక్రమాన్ని సోమవారం కరీంనగర్ జిల్లా డిఐఈఓ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగాధరలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంచి ఫలితాల సాధన కొరకు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తమ సొంత ఖర్చులతో అల్పాహార కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. దాతలుంటే కళాశాల ప్రినిసపాల్‌ను సంప్రదించి వారి దాతృత్వాన్ని చాటుకోవాలని కోరారు. అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు విద్యార్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## మాల మహానాడు నాయకులు ముందస్తు అరెస్టు

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** మాల మహానాడు నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నాయకులుమాట్లాడుతూ రాబోయే కాలంలో ఎస్‌సిరిజర్వేషన్లను మొత్తం ఎత్తివేసి విద్యా, ఉద్యోగ, రాజకీయ పరంగా ఎలాంటి అవకాశాలు లేకుండా చేయడానికి ప్రభుత్వాలు దుష్ప్రచారం చేసి మాలలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్ని అరెస్టులు చేసినా మాలల ఉద్యమం ఆగదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మహాదశ మొగిలి, జిల్లా కార్యదర్శి బోగం చిరంజీవి, మండల అధ్యక్షుడు తాడెం దిలీప్ తదితరులున్నారు.

## మరణించిన కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణ కేంద్రానికి చెందిన తాళ్లపల్లి కనకయ్య (ఓంకార్ టిఫిన్ సెంటర్), రచయిత తాళ్లపల్లి చత్రపతి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శించారు. వారి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డిలున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రామ నర్సయ్య కుటుంబానికి పదవ తరగతి స్నేహితులు అండగా నిలిచారు. 20002001 పదవతరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు తమ వంతు సహాయంగా 58వేల నగదును మరణించిన నర్సయ్య కుటుంబానికి అందజేశారు. భవిష్యత్తులో తమ స్నేహితుని కుటుంబానికి అండగా ఉండి పిల్లల చదువుకు తోడ్పాటు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చర్ల శ్రీనివాస్, మిట్టపల్లి జీవన్, బిట్ల నరేష్, సుంకెట జీవన్, రాజేందర్, జీవన్, నర్సయ్య ఉన్నారు.

## కాండం తొలుచు పురుగును నివారించవచ్చు

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** వరి సాగులో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసే కాండం తొలుచు పురుగును రైతులు సులువుగా నివారించవచ్చునని మండల వ్యవసాయశాఖ అధికారిణి రేణుక అన్నారు. ఆమె సోమవారం మహ్మద్‌నగర్ మండలంలోని మగ్దుంపూర్ గ్రామ శివారులో వరి నాట్లు వేస్తున్న రైతులు, వ్యవసాయ కూలీలతో మాట్లాడారు. రైతులు వ్యవసాయశాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. అదేవిధంగా వరికి అధికంగా ఎరువులు, పురుగుమందులు వినియోగించరాదని, వ్యవసాయశాఖ సూచనల మేరకే మందులు ఉపయోగించాలనిఏఈసూచించారు. ఈ కార్యక్రమంలో ఎఈతో పాటు ఎఇఒలు, రైతులు పాల్గొన్నారు.

## వెల్లి విరిసిన మత సామరస్యం

**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం అయ్యప్ప స్వామి ఆలయంలో స్థానిక వ్యాపారి హుసేన్, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి ముఖీద్ మంగళవారం అయ్యప్ప మాల ధరించిన స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలను శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. హిందూ, ముస్లీంల ఐక్యతను చాటి చెప్పేలా అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు ఏసి మత సామరస్యాన్ని చాటి చెప్పారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సురేష్, శేఖర్, గంగారెడ్డి, అయ్యప్ప మాలాధరులు పాల్గొన్నారు.